


# విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యంగా...

డెంకాడ ,ఏప్రిల్24(ఆంధ్రప్రభ): మండలంలోని జొన్నాడ వద్ద గల లెండి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన విద్యార్థుల నైపుణ్యత శిక్షణ కార్యక్రమం లో భాగంగా లెండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పేటెంట్స్అండ్ ప్రొటెక్షన్ నిర్వహించారు.ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యం ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, పేటెంట్స్, కాపీరైట్స్, ట్రేడ్‌మార్క్స్ వాటి ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్అండ్ డిజైన్స్,రాఘవ రావు శ్రీపతి మాట్లాడుతూ దరఖాస్తు ప్రక్రియ ప్రాముఖ్యత ఆవిష్కరణల రక్షణపై విలువైన సమాచారం అందించారు.ఈ సందర్భంగా ఐఐసీ కోఆర్డినేటర్ డా. వసంత్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిం చడం మరియు తమ ఆలోచనలను రక్షించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డా. హరి బాబు తమ్మినేని మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యా ర్థులలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లెండి కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ఐఐసీ టీమ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఐపీ ఆర్ పై విలువైన అవగాహన పొందారు.

సాక్షి

# పేటెంట్ రైట్స్‌పై వర్క్‌షాప్

**డెంకాడ:** నూతన ఆవిష్కరణలకు సంబంధించి, పేటెంట్ రైట్స్ పొందడం చాలా అవసరమని చెన్నైకు చెందిన అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్ అండ్ డిజైన్స్ శ్రీపతి రాఘవరావు అన్నారు. మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఇనిస్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఐపీఆర్ పేటెంట్ రైట్స్, ప్రొడక్షన్ అనే అంశాలపై శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఇదే కార్యక్రమానికి రిసోర్సుపర్సన్‌గా విచ్చేసిన రాఘవరావు..పేటెంట్ల ప్రాధాన్యం, దరఖాస్తు ప్రక్రియ, ఆవిష్కరణల రక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం రిసోర్సుపర్సన్‌ను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.హరిబాబు సత్కరించారు.

25/04/2026 | Mana Vizianagaram | Page : 9
Source : https://epaper.sakshi.com/

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

రమణమూర్తి, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# లెండిలో వర్క్‌షాప్

**డెంకాడ :** మండలంలోని జొన్నాడ వద్ద ఉన్న లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్నోవేషన్ కౌన్సిల్ 11సి ఆధ్వర్యంలో ఎల్‌పిఆర్ పేటెంట్స్ అండ్ ప్రొటెక్షన్ అనే అంశంపై శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. చెన్నైకి చెందిన పేటెంట్స్ డిజైన్స్ అసిస్టెంట్ కంట్రోలర్ రఘురాం మాట్లాడుతూ పేటెంట్ల ప్రాముఖ్యత, దరఖాస్తు ప్రక్రియ, ఆవిష్కరణలో రక్షణపై అవగాహన కల్పించారు. ఎల్‌ఎల్‌సి కోఆర్డినేటర్ డాక్టర్ వసంత్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడం, తమ ఆలోచనలను రక్షించుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిబాబు, అధ్యాపకులు, ఎల్‌ఎల్‌సి టీం సభ్యులు పాల్గొన్నారు.

Date: 2026-04-25, Edition:Vizianagaram, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com